క్లుప్తంగా

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



పమిడిముక్కల: మంటాడమెయిన్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు మేరుగ స్వరాజ్యలక్ష్మి రూ.10 వేల విలువైన దుప్పట్లు అందజేశారు. పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో 72 మంది విద్యార్థులకు దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. దాత స్వరాజ్యలక్ష్మికి హెచ్ఎం ప్రకాష్‌కుమారి కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ మాజీ అధ్యక్షుడు పులి శ్రీనివాసరావు, ఎస్‌జీటీ కోదూరు గౌరి, ఉపాధ్యాయులు ఎస్.వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకలు అందజేత



తోట్లవల్లూరు: పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకలను సోమవారం పంపిణీ చేశారు. తోట్లవల్లూరులోని దైవ సేవకులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ క్రిస్మస్ కానుకలను ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు కిలారపు గంగాధరరావు, ఈడ్పుగంటి ఎలీషా, కిలారపు రామకృష్ణ, గోనేపల్లి శ్రీనివాసరావు, బుడే, ఓగిరాల గ ణేష్, అద్దేపల్లి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

కార్మికులకు దుప్పట్లు ..



పమిడిముక్కల: మండలంలోని చోరగుడి గ్రామంలో షేరింగ్ అండ్ కేరింగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు చేతనైన సహాయం చేయాలనే సంస్థ ఆలోచన అభినందనీయమని సర్పంచ్ కందిమళ్ల పూర్ణకుమారి తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు హసన్ అహ్మద్, కత్తిక నాగేశ్వరరావు, అమ్మిరెడ్డి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండ్లు..




పామర్రు: పామర్రు గ్రామంలోని చిరు వ్యాపారులకు సహాయంగా పామర్రు ఎమ్మె కైలే అనిల్‌కుమార్ ఆర్థిక సహాయంతో ప్రత్యేకంగా తయారు చేసిన తోపుడు బండ్లను ఎమ్మెల్యే చిరువ్యాపారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిరువ్యాపారులకు చేయూతగా ఉండేందుకు ఈ తోపుడు బండ్లను ఆరుగురు చిరు వ్యాపారులకు ఆరు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ టీ శ్రీనివాసరావు, పార్టీనాయకులు బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, కూసం పెద వెంకటరెడ్డి, శ్రీలక్ష్మి, చిరువ్యాపారులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ నిధుల పెంపు పేదలకు వరం



మండవల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూ.25 లక్షలు వర్తింపజేయడం పేదలకు వరం అని సర్పంచ్ మెండా ఝూన్సీ సోమవారం పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం ప్రకటించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల దైవంగా సీఎం జగన్‌ను అభివర్ణించారు. పేద వర్గాలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడినా వారికి అండగా ప్రభుత్వం ఉంటుందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం



మండవల్లి: శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దివ్య ఆశీస్సులతో లోకుమూడి దత్తాశ్రమంలో సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. స్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆ తరువాత నిర్వహించిన అన్నసమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్, గొర్తి ప్రభాకర్ దీక్షితులు, హరిమోహన్, ఎస్. రామకృష్ణంరాజు దంపతులు, వై.రమణ కల్యాణం జరిపించిన వారిలో ఉన్నారు.

వైభవంగా షష్ఠి మహోత్సవం

- ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు
- పుట్టలో పాలుపోసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే


పుట్టలో పాలు పోస్తున్న ఎమ్మెల్యే దంపతులు


పుట్టలో పాలు పోస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం -చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ షష్ఠి ఉత్సవాలకు సోమవారం భక్తులు పోటెత్తారు. ఉత్సవాలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), వీరకుమారి దంపతులు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పుట్టలో పాలు పోసి ప్రారంభించారు. వేకువజామునే జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటల సమయానికి ఆలయ ఆవరణ సింగరాయపాలెం సెంటర్ భక్తులతో కిటకిటలాడిపోయింది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లన్నీ నిండిపోయి ఆవరణ బయట రోడ్లపైన భక్తులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాగబంధాల వద్ద పూజలు చేసేందుకు భక్తులు పోటీ పడడంతో తీవ్ర రద్దీ ఏర్పడింది. ఆవరణ ఆసాంతం ఇసుక వేస్తే రాలని విధంగా భక్తులతో కిటకిటలాడిపోయింది. పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. సింగరాయపాలెం సెంటర్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసు సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య, ఉత్సవ కమిటీ సభ్యులు బుసన బోయిన ఆంజనేయులు, గణేషుల నాగసురేష్, భట్రాజు రుక్మిణి, కటకం సత్యప్రసాద్, వడ్లమన్నాడు సావిత్రి, రెడ్డి త్రివేణి, చుండూరి వరలక్ష్మి, లేళ్ళ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణ చేశారు. స్థానిక బావాజీ మఠంలో స్వామివారి పుట్టవద్ద భక్తులు పాలుపోసి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. మండలంలోని చినకామనపూడి, నరసన్నపాలెం, గురజ, వడాలి, పెదగొన్నూరు, ఊటుకూరు, వాడవల్లి గ్రామాల్లోని నాగేంద్రస్వామి ఆలయాల వద్ద షష్ఠి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

భక్తిశ్రద్ధలతో షష్ఠి మహోత్సవాలు

గుడివాడ టౌన్: స్థానిక ఆటోనగర్ 5వ లైన్‌లో నాగమల్లేశ్వర బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో షష్ఠి కల్యాణ మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొని సామూహిక కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సైన్యాధికారి అని రక్షణ వ్యవస్థ బాగుంటే కుటుంబం బాగుంటుందని, ప్రజలు రక్షించబడతారని అన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

గుడివాడ టౌన్(పర్నాస): గుడివాడ రూరల్ మండలం పర్నాస గ్రామంలో నాగేంద్రస్వామి దేవస్థానంలో స్వామి షష్ఠి కల్యాణం ఘనంగా జరిగింది. జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ షష్ఠి కార్యక్రమంలో 108 మంది దంపతులు పాల్గొని కల్యాణం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పుట్టలో పాలుపోశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. మాజీ సర్పంచ్ పల్లపోతు బసవయ్య, ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ల వీర్రాజు, ప్రముఖులు పాల్గొన్నారు.

మండవల్లిలో...

మండవల్లి: మండవల్లి, కానుకొల్లు గ్రామాల్లోని శ్రీ నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం షష్ఠి మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. మండవల్లిలో ఆలయ అర్చకులు గూడూరు శ్రీనివాసరావు భక్తులచే పూజలు జరిపించారు. భక్తులు పుట్టలో పాలుపోసి, గుడ్లు వేశారు. అరటి పళ్లు, టెంకాయలు సమర్పించి తమకు మంచి జరగాలని కోరుకున్నారు.


సామూహిక షష్ఠి నిర్వహిస్తున్న భక్తులు


పాలు పోసేందుకు పుట్ట వద్ద వేచియున్న భక్తులు

విద్యావైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- పెదపూడిలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

పెదపూడి(మొవ్వ): దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కార్పొరేట్ స్థాయిలో పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పెదపూడి పంచాయతీ కార్యాలయం వద్ద స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గ్రామ సర్పంచ్ తాతా రజిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే తపనతో ఆరోగ్య శ్రీని ప్రవేశ పెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిది అయితే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి అనేక రోగాలను చేర్చటమే కాకుండా రూ.5 లక్షలు ఉన్న పరిమితిని రూ.25 లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే చెందుతుందన్నారు. పెదపూడి పంచాయతీ పరిధిలో 1287 మందికి కొత్త ఫీచర్లో రూపొందించిన స్మార్ట్ కార్డులను త్వరలో పంపిణీ చేయనున్నట్లు వివరించారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ తాతా రజిని, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్, మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.వేదరాజ్, పీఏసీఎస్ చైర్మన్ కైలా శ్రీవల్లి, సర్పంచ్ వాకా బాలకృష్ణ, కైతేపల్లి అన్నామణి, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరా శరణు.. శరణు..


కైకలూరు చిన్నచెరువు గట్టు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

కైకలూరు/కలిదిండి: కలిదిండి మండలం పెదలంక పార్వతీ సమేత నాగేశ్వరస్వామి, వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానాల్లో 68వ వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, వీరాకుమారి దంపతులు స్వామివారి పుట్టలో పాలు పోశారు. కైకలూరు చిన్న చెరువుగట్టు వద్ద వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి 38వ వార్షిక షష్ఠి మహోత్సవాలకు ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఆచవరం షష్ఠి సందర్భంగా భారీ అన్నసమారాధన జరిగింది. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, చేబోయిన వీర్రాజు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, మోక రామకృష్ణ, దేవస్థాన చైర్మన్ అయినాల సత్యనారాయణ, ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, ఏసుబాబు, మాడపాటి చింతయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండవల్లి: దేవిచింతపాడులో వేంచేసిఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానంలో సోమవారం జరిగిన షష్ఠి ఉత్సవాల్లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) దంపతులు పాల్గొని పూజలు చేశారు. అన్నసమారాధనలో ఎమ్మెల్యే డీఎన్నార్ వడ్డన చేశారు. అయ్యవారిరుద్రవరంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ చాగంటి శ్రీనివాస్ విశేష పూజలు జరిపించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నసమారాధనలో ఎమ్మెల్యే వడ్డన చేశారు.

కుల గణనకు సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ


సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి

గుడివాడ టౌన్: ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు సమ పాళ్లలో ప్రజలకు చేరాలంటే కులగణన ఎంతో అవసరమని మున్సిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం హాలులో వివిధ పార్టీల నాయకులు, సంఘ సంస్కర్తలు, అధికారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వలంటీరు, సచివాలయ ఉద్యోగులు, మరో ప్రభుత్వ ఉద్యోగితో కూడిన బృందం కులగణన చేసేందుకు వస్తారన్నారు. వారికి కావలసిన సమాచారాన్ని అందజేసి ప్రభుత్వం తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దీని వలన ప్రతి ఒక్కరి ఎదుగుదలకు తీసుకోవాల్సిన నిర్ణయాలు అమలు విధానం సులువవుతుందన్నారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపీడీఓ ఏవీ రమణ, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసులు, వివిధ అసోసియేషన్‌ల నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి కులగణన చేపట్టిందని తహసీల్దార్ డెక్కా రాజ్యలక్ష్మి తెలిపారు. కుల గణన జరిగితే అన్ని కులాలు, వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు దామాషా పద్ధతిలో అందుతాయన్నారు. వీరంకిలాకు కల్యాణ మండపంలో సోమవారం కుల గణనపై అవగాహన సదస్సు జరిగింది. నాయకులు, కుల పెద్దలతో కుల గణనపై చర్చించారు.కులాలవారీ జనాభా వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధి తెలుసుకోవడానికి కులగణన అవసరమని ఎంపీడీఓ విఠల్‌పాల్ తెలిపారు. సమసమాజాన్ని స్థాపించడానికి కులగణన దోహదపడుతుందన్నారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ మీర్జా సజ్జాద్ అలీ, కోఆప్షన్ సభ్యులు దియానత్ అలీ, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నిర్మాణాలను వేగవంతం చేయండి

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: జగనన్న గ్రీన్ విలేజ్ లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా పూర్తిచేసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సూచించారు. కలిదిండి పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి మురళీతో కలసి కైకలూరు వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌ను సోమవారం సందర్శించారు. పలువురు లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కైకలూరు పట్టణానికి దీటుగా జగనన్న గ్రీన్ విలేజ్ రూపుదిద్దుకుంటుందన్నారు. ఇప్పటికే అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. కేడీసీసీ బ్యాంకు ద్వారా రుణాలను సైతం మహిళలకు ఇంటి నిర్మాణాలకు అందిస్తున్నామన్నారు. నిర్ణయించిన సమయానికి పనులు పూర్తి చేసుకోవాలని చెప్పారు.

ప్రత్యేక పూజలు

పామర్రు: మార్గశిమాసం శుద్ధ షష్ఠిని సుబ్రహ్మణ్య షష్ఠిగా సోమవారం భక్తులు జరుపుకున్నారు. స్థానిక వల్మీకేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న సుబ్రమణ్యేశ్వరస్వామి విగ్రహానికి భక్తులు బొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, సుశీల దంపతుల ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. గీతాపారాయణ లలితా విష్ణు సహస్ర నామ పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. పూజలను ఆలయ అర్చకులు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

తీర్థయాత్రలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు

గుడివాడ టౌన్: ధనుర్మాసం సందర్భంగా సప్త శ్రీనివాస తీర్థయాత్రలకు గుడివాడ ఆర్టీసీ డిపో నుంచి ప్రతి శనివారం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జి.రాజేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు ఉదయం 4 గంటలకు డిపోలో బయలుదేరి అప్పనపల్లి, యానం, మండపేట, వాడపల్లి, అన్నవరపాడు, కొడమంచిలి, అబ్బురాజుపాలెంలో సందర్శనలు పూర్తిచేసుకుని తిరిగి రాత్రి 10 గంటలకు గుడివాడ చేరుతుందన్నారు. టికెట్ ధర రూ. 650గా నిర్ణయంచినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 73829 03299, 91771 01904లో సంప్రదించాలని కోరారు.

కైకలూరు నుంచి...

కైకలూరు: ధనుర్మాసోత్సవాల సందర్భంగా ప్రతి శనివారం గుడివాడ ఆర్టీసీ డిపో వద్ద ఉదయం 4 గంటల నుంచి సప్త శ్రీనివాస తీర్థయాత్ర బస్సు ప్రారంభమవుతోందని డిపో మేనేజరు ఏ.రాజేష్‌కుమార్ సోమవారం చెప్పారు. స్వయం భూ గోవింద క్షేత్రాలైన అప్పనపల్లి, యానం, మండపేట, వాడపల్లి, అన్నవరప్పాడు, కొడమంచిలి, అబ్బురాజుపాలెం స్వామి దర్శనాలు చేసుకోవచ్చన్నారు. తిరిగి గుడివాడ రాత్రి 10 గంటలకు బస్సు చేరుతోందన్నారు. గ్రామంలో ఎక్కువ మంది బృందాలుగా ఏర్పడితే నేరుగా ఆ గ్రామానికి బస్సును పంపిస్తామన్నారు. టికెట్ ధర ఒకొక్కరికీ రూ.650 వంతున నిర్ణయించామన్నారు. వివరాలకు ఈ కింద సెల్ నంబర్లను 73829 03299, 91771 01904 సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

ఆరోగ్యశ్రీ వ్యయ పరిమితి పెంపుపై హర్షం

కైకలూరు: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సల వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచి, మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలపై ఉన్న ప్రేమకు నిదర్శనమని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. ఆరోగ్యశ్రీపై సీఎంతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కైకలూరు తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ఎంపీపీ పాల్గొన్నారు. సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఎంపీడీవో వీవీ ఉమామహేశ్వరరావు, ఎంఈవో-2 శ్రీనివాసరావు, డాక్టర్లు శంకర్, అన్నపూర్ణ, కీర్తి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్పందనలో వినతిపత్రం అందజేత

మండవల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండలశాఖ అధ్యక్షుడు టి అప్పారావు తహసీల్దార్ కే రాజ్‌కుమార్, ఎంపీడీఓ టీకే వెంకటరమణలకు వినతిపత్రం అందజేశారు. స్థానిక ప్రధాన సెంటర్ నుంచి ఇంగిలిపాకలంక వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో ఇరువైపులా డ్రెయినేజీ సౌకర్యం లేక పలు చోట్ల నీరు రోడ్డుపైకి చేరుతున్నాయని, అధికారులు స్పందించి డ్రెయినేజీ నిర్మించాలని కోరారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక


క్యాండిల్ లైట్ సర్వీస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాని, ఎమ్మెల్సీ

గుడివాడ టౌన్: స్థానిక రాజేంద్రనగర్‌లోని జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాలులో గ్రాండ్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత పాస్టర్ పండు మద్దాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్యాండిల్ లైట్ సర్వీస్ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మత విశ్వాసానికి అనుగుణంగా సంప్రదాయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కోట్లాది మంది ప్రజలకు మేలు చేసే ఆరోగ్యశ్రీ పథకాన్ని దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టడానికి రోగులను స్వస్థపర్చాలనే దైవసందేశం కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో హెలెన్ ఫౌండేషన్ అధ్యక్షుడు చోరగుడి ఇశ్రాయిల్, ఐడీసీఆర్ అధ్యక్షుడు పీవీ ప్రసాదరావు, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, క్రైస్తవులు, విశ్వాసులు పాల్గొన్నారు.


గురజాడలో పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు, గణేష్

పాస్టర్లకు క్రిస్మస్ కానుకల పంపిణీ

పమిడిముక్కల: మండలంలోని పాస్టర్లకు క్రిస్మస్ కానుకల పంపిణీ సోమవారం జరిగింది. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ తాడంకి, గురజాడ, మర్రివాడ తదితర గ్రామాల్లో పాస్టర్లకు కానుకలను పార్టీ నాయకులు పంపిణీ చేశారు. యలమంచిలి గణేష్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, యేనుగ మస్తాన్‌రావు, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ఆకాంక్ష

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- పామర్రు పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం


పామర్రులో బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్ష అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు పట్టణంలోని కొబ్బరితోటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తొలుత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగాని వాళులర్పించారు. ఇంటింటికీ తిరిగి వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాలను కర పత్రాలను అందించారు. సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని 99 శాతం పైగా నెరవేర్చిన ఏకై క ముఖ్యమంత్రి మన జగన్ మాత్రమే అని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరొక సారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. కుల, మత పార్టీ, ప్రాంత విబేధాలులేకుండా అర్హత ఉంటే చాలు అన్ని పథకాలను ఇస్తూ, రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి,ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, భోగిన వెంకటేశ్వరమ్మ, గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్‌లు కె కస్తూరి, డి బాల వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వార్డు మెంబర్లు ఏ శ్రీహరి, నవుడు శ్రీలక్ష్మి, గ్రామ కార్యదర్శి అబ్దుల్‌సలీం, ఏఎంసీ డైరెక్టర్ ఎస్ సాంబిరెడ్డి, కె.పెద వెంకటరెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, పార్టీనేతలు బి.అప్పిరెడ్డి, దాసి మల్లిఖార్జునరావు, బి.మధురెడ్డి, నవుడు సింహాచలం, తదితర పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి జగనన్నే కావాలి

ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమం


శ్రీహరిపురంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రామిశెట్టి

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలోని పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నే తిరిగి ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని శ్రీహరిపురంలో 'ఏపీకీ జగనన్నే ఎందుకు కావాలంటే'.. కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్న జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. గ్రామంలోని వైఎస్సార్ సీపీ పతాకాన్ని, సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ, బత్తిన కిషోర్, కోమటి విష్ణువర్ధన్, బొర్రా శేషుబాబు, రంగిశెట్టి కొండా, గణేషుల సురేష్, సాక్షి సాయిబాబు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం స్థానిక 16వ వార్డులో సోమవారం జరిగింది. గడచిన నాలుగున్నర సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి ప్రజల సంక్షేమానికి ఏవిధంగా పాటుపడింది, ఎన్ని పథకాలు అమలుచేసింది వక్తలు వివరించారు. ఇందులో భాగంగా 16వ వార్డుకు సంబంధించి 3,245 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.9 కోట్ల 87 లక్షల 29 వేల 306, 1,508 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.4 కోట్ల 46 లక్షల 41 వేల 164, మొత్తం రూ.14 కోట్ల 33 లక్షల 70 వేల 740 రూపాయలు అందజేశారన్నారు. అందుకే జగనన్న పాలన రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కరపత్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ చైర్మన్ గుదే లక్ష్మీ రంగనాయకమ్మ, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకట లక్ష్మీ కుమారి, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, సి-2 ఇన్‌చార్జ్ ఎ కృష్ణమోహన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్‌లో మెలకువలు అవసరం

గుడివాడ టౌన్: ఎంబీఏ విద్యార్థులకు మార్కెటింగ్ స్కిల్స్ ఎంతో అవసరమని కేఎల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్.రాజేష్ అన్నారు. సోమవారం స్థానిక ఏఎన్నార్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు 'మార్కెట్ డైనమిక్స్ ఇన్ బిజినెస్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మార్కెటింగ్ స్కిల్‌పై న్యూస్ పేపర్స్‌లో వచ్చే ఆర్టికల్స్‌ను ఫాలో అవ్వాల్సిందేనన్నారు. స్టాక్ మార్కెట్ హెచ్చు తగ్గులు, ఇతర అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉంటే భవిష్యత్‌లో మంచి అవకాశాలు పొందుతారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, గ్రంథాలయ అధికారిణి బీఎస్ఎస్ పద్మజ, ఎంబీఏ విభాగాధిపతి ఎంబి సువర్చల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.